అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..




నేడు ప్రజాపాలన దినోత్సవం
పబ్లిక్ గార్డెన్‌లో జెండా

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103


సంపుటి - 2 సంచిక -165 బుధవారం17 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## మెట్రో సెక్యూరిటి గార్డులుగా ట్రాన్స్‌జెండర్లు 20మందికి నియామక పత్రాలు అందచేత




## డ్రగ్స్ కేసుల్లో చిక్కుకున్న 16,000 మంది
# విదేశీయుల బహిష్కరణ



- మాదకద్రవ్యాల ముఠాలపై కేంద్ర ప్రభుత్వం భారీ చర్యలు
- ఎన్‌సీబీ నివేదిక ఆధారంగా కేంద్ర హెూం శాఖ నిర్ణయం
- జాబితాలో బంగ్లాదేశ్, నైజీరియా, మయన్మార్ దేశీయులు
- కొత్త వలస చట్టం నిబంధనల ప్రకారం బహిష్కరణ ప్రక్రియ
- ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో డిటెన్షన్ కేంద్రాల్లో ఉన్న విదేశీయులు

మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. దేశవ్యాప్తంగా డ్రగ్స్ సంబంధిత కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న సుమారు 16,000 మంది విదేశీ పౌరులను దేశం నుంచి బహిష్కరించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. **మిగతాది 2లో...**

## సమాజంలో మహిళల
# పాత్ర కీలకమైనది



- మహిళా ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలి
- ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా చూడాలి
- సవాళ్లు ఉన్నా..విధి నిర్వహణలో సమర్థంగా రాణింపు
- మహిళా ఉద్యోగుల సమస్యలపై 22న రౌండ్ టేబుల్ సమావేశం
- సచివాలయ ఉద్యోగుల సమావేశంలో మంత్రులు సీతక్క, సురేఖ

హైదరాబాద్**సెప్టెంబర్16 (జర్నలిస్ట్ వార్త)::** సమాజంలో మహిళల పాత్ర కీలకమైనదని రాష్ట్ర మంత్రులు . సీతక్క, కొండా సురేఖ లు అన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ఫలితాలను ప్రజలకు అందించే దిశలో పని చేయాలని, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంత్రులు అభిప్రాయపడ్డారు. **మిగతా 2లో...**

## మందుల రీ-లేబులింగ్
# తప్పనిసరి కాదు

- మందుల రీ-లేబులింగ్‌పై ఫార్మా కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం ఊరట
- మార్కెట్లో ఉన్న పాత స్టాక్‌ను వెనక్కి పిలవాల్సిన అవసరం లేదని స్పష్టీకరణ




హైదరాబాద్**సెప్టెంబర్16 (జర్నలిస్ట్ వార్త)::** ఫార్మాస్యూటికల్ రంగానికి కేంద్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. కొన్ని వైద్య పరికరాలపై జీఎస్టీ రేట్లను ఇటీవల తగ్గించిన నేపథ్యంలో, మార్కెట్లో ఇప్పటికే ఉన్న **మిగతాది 2లో...**

## బెట్టింగ్ యాప్ కేసులో యువరాజ్, సోనూ సూద్‌లకు ఈడీ సమన్లు

### 1xBet బెట్టింగ్ యాప్ కేసులో దర్యాప్తు ముమ్మరం చేసిన ఈడీ

- మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్పలకు సమన్లు
- నటుడు సోనూ సూద్‌ను కూడా విచారణకు పిలిచిన అధికారులు
- గతంలో శిఖర్ ధావన్, సురేశ్ రైనాలను ప్రశ్నించిన ఈడీ




## కేంద్రం జీఎస్టీ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం

- తెలంగాణలో జీఎస్టీ కమిటీని నియమించిన బీజేపీ..
- జీఎస్టీపై దృష్టి సారించిన తెలంగాణ బీజేపీ
- ఆరుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీ నియామకం
- కమిటీలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,
- ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబుకు చోటు




## తెలంగాణలో
# అసమర్థపాలన

### నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురు వ్యక్తులు

### మూడు రోజులు గడుస్తున్నా వెలికితీయకపోవడంపై కేటీఆర్ విమర్శలు ఆగ్రహం



హైదరాబాద్**సెప్టెంబర్16 (జర్నలిస్ట్ వార్త)::** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన కొనసాగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. భారీ వర్షాల కారణంగా హైదరాబాద్‌లో నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురి మృతదేహాలను మూడు రోజులు గడుస్తున్నా వెలికితీయకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. **మిగతాది 2లో...**

## జిఎస్టీ రేట్ల తగ్గింపు
# ప్రజలకు చేరాలి

ధరల వివరాలను వ్యాపారులు డిస్ప్లే చేయాలి
ట్రేడర్స్ అసోసియేషన్లకు భట్టి సూచన



హైదరాబాద్**సెప్టెంబర్16 (జర్నలిస్ట్ వార్త)::** జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలని డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వస్తువులు, సేవల పన్ను రేట్ల సవరణ తర్వాత డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలో**మిగతాది 2లో...**

## సాంప్రదాయ యుద్ధాలకు
# కాలం చెల్లింది

కొత్త సవాళ్లకు సిద్ధంగా ఉండండి
: సైన్యానికి రాజ్‌నాథ్ సింగ్ పిలుపు



సాంప్రదాయ యుద్ధ పద్ధతులకు కాలం చెల్లాయని, ఇకపై దేశం ఎదుర్కోబోయేది సమాచార, సైద్ధాంతిక, పర్యావరణ, జీవ సంబంధిత యుద్ధాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. **మిగతాది 2లో...**

## సాగుచేసుకుంటున్న
# రైతులకే పట్టాలు

- మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి
- సాగర్ నియోజకవర్గ భూ సమస్యలపై సమీక్ష
- రెవెన్యూ, అటవీ అధికారులకు మంత్రి పొంగులేటి సూచన



# కేంద్రం జీఎస్టీ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం

## తెలంగాణలో జీఎస్టీ కమిటీని నియమించిన బీజేపీ..

హైదరాబాద్**సెప్టెంబర్16 (జర్నలిస్ట్ వార్త)::**
తెలంగాణలో జీఎస్టీపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించేందుకు బీజేపీ నడుం బిగించింది. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న జీఎస్టీ సంబంధిత నిర్ణయాలను క్షేత్రస్థాయికి బలంగా చేరవేసే లక్ష్యంతో ఆరుగురు సభ్యులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందరరావు మంగళవారం ఈ కమిటీని ప్రకటించారు. ఈ కమిటీలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు సభ్యులుగా ఉన్నారు. వీరితో పాటు బొమ్మ జయశ్రీ, క్రాంతి కిరణ్, పోరెడ్డి కిశోర్ రెడ్డి, హనుమాండ్లు కూడా ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ విధానంలో ఎప్పటికప్పుడు చేస్తున్న మార్పులు, వాటి ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడమే ఈ కమిటీ యొక్క ప్రధాన విధి అని తెలుస్తోంది. జీఎస్టీపై ప్రతిపక్షాల నుంచి వస్తున్న విమర్శలను తిప్పికొడుతూ, వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకు ఈ కమిటీ వ్యూహాత్మకంగా పనిచేయనుంది.

# డ్రగ్స్ కేసుల్లో చిక్కుకున్న 16,000 మంది విదేశీయుల బహిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)
నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ భారీ బహిష్కరణ ప్రక్రియకు కేంద్రం శ్రీకారం చుట్టింది. ఇటీవలి కాలంలో మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించి చేపట్టిన అతిపెద్ద చర్యల్లో ఇది ఒకటిగా నిలవనుంది. డ్రగ్స్ స్మగ్లింగ్ నుంచి రవాణా వరకు వివిధ రకాల నేరారోపణలు ఎదుర్కొంటున్న విదేశీయులను గుర్తించి, వారి జాబితాను ఎన్‌సీబీ సిద్ధం చేసింది.
ఈ జాబితాను ఇప్పటికే హోం మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత ఏజెన్సీలకు అందజేసినట్లు సమాచారం. బహిష్కరణకు గురికానున్న వారిలో బంగ్లాదేశ్, ఫిలిప్పీన్స్, మయన్మార్, మలేషియా, ఘనా, నైజీరియా వంటి దేశాలకు చెందిన వారు ఉన్నారు. ప్రస్తుతం వీరంతా దేశంలోని పలు రాష్ట్రాల్లో ఉన్న డిటెన్షన్ కేంద్రాల్లో అదుపులో ఉన్నారు. కొత్తగా అమల్లోకి వచ్చిన వలస చట్టంలోని నిబంధనల ప్రకారం వీరిని వారి సొంత దేశాలకు పంపించే ప్రక్రియను చేపట్టనున్నారు.

# బెట్టింగ్ యాప్ కేసులో యువరాజ్, సోనూ సూద్‌లకు ఈడీ సమన్లు

అక్రమ బెట్టింగ్ యాప్ '1%ఇదీవ్%'కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ కేసులో ఇప్పటికే పలువురు సినీ, క్రీడా ప్రముఖులను ప్రశ్నించిన అధికారులు.. తాజాగా మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, ప్రముఖ నటుడు సోనూ సూద్‌లకు సమన్లు జారీ చేశారు. ఈ నెలలోనే వారిని విచారించేందుకు ఈడీ సిద్ధమైంది.
ఈడీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ నెల 22న రాబిన్ ఉతప్ప, 23న యువరాజ్ సింగ్, 24న సోనూ సూద్ విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ బెట్టింగ్ యాప్‌ను ప్రచారం చేసినందుకు గాను వారి ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాలపై అధికారులు ఆరా తీయనున్నారు. కాగా, ఈ కేసులో భాగంగా బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా, మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి మంగళవారం తమ పత్రాలను ఈడీ అధికారులకు సమర్పించారు. ఈ విషయంపై వారి తరఫు న్యాయవాది శశి కౌశిక్ మాట్లాడుతూ, "వారు సమర్పించినవి సాధారణ పత్రాలు మాత్రమే. అందులో ముఖ్యమైనవి ఏమీ లేవు. విచారణలో భాగంగా అధికారులు వారి కాంటాక్టులను ధృవీకరించుకుంటున్నారు. ఇది కేవలం దర్యాప్తులో ఒక సాధారణ ప్రక్రియ మాత్రమే" అని వివరించారు. 1%ఇదీవ్% బెట్టింగ్ యాప్ కార్యకలాపాల్లో భారీగా మనీ లాండరింగ్ జరిగినట్లు ఈడీ ఆరోపణలు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ యాప్‌కు ప్రచారకర్తలుగా వ్యవహరించిన ప్రముఖులపై దృష్టి సారించింది. గతంలో భారత మాజీ క్రికెటర్లు శిఖర్ ధావన్, సురేశ్ రైనాలను కూడా ఈడీ అధికారులు గంటల తరబడి ప్రశ్నించారు. సైప్రస్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థపై ఇప్పటికే యూకే, అమెరికా, రష్యా, స్పెయిన్, ఫ్రాన్స్ వంటి దేశాల్లో ఆర్థిక అవకతవకల ఆరోపణలతో నిషేధం అమల్లో ఉంది. గతేడాది సంచలనం సృష్టించిన 'మహాదేవ్ సట్టా యాప్' కుంభకోణం తరహాలోనే ఈ కేసులో కూడా పలువురు సెలబ్రిటీల ప్రమేయం బయటపడటం గమనార్హం.

# మెట్రో సెక్యూరిటి గార్డులుగా ట్రాన్స్‌జెండర్లు

## 20మందికి నియామక పత్రాలు అందచేత

హైదరాబాద్, సెప్టెంబర్16(ఆర్ఎన్ఎ):



హైదరాబాద్ మెట్రో లో 20 మంది ట్రాన్స్‌జెండర్లను తెలంగాణ ప్రభుత్వం సెక్యూరిటీ గార్డులుగా నియమించింది.. ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ- గార్డులుగా నియమిస్తూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియామక పత్రాలు అందజేశారు. సెక్యూరిటీ- గార్డు నియామకాల కోసం దాదాపు 300 నుంచి 400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్ల అభ్యున్నతికి, వారు ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారని.. ఈ నేపథ్యంలోనే వీరిని నియమించారని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవంగా బతకాలనే ఉద్దేశంతో ఈ అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. వారు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా ఆదర్శంగా నిలవాలని చెప్పుకొచ్చారు. వీరు ఈ సమాజానికి ఏ మాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలని తెలిపారు. ట్రాన్స్‌జెండర్‌లకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి కచ్చితంగా అమలు చేస్తారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

# సాంప్రదాయ యుద్ధాలకు కాలం చెల్లింది

ఈ సరికొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు సాయుధ దళాలు సర్వసన్నద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం కోల్‌కతాలో జరిగిన కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్ 2025లో ఆయన ప్రసంగించారు. ప్రస్తుత కాలంలో యుద్ధాలు ఎప్పుడు, ఎలా మొదలవుతాయో ఊహించడం చాలా కష్టమని రాజ్‌నాథ్ అన్నారు. "యుద్ధం రెండు నెలలు జరగొచ్చు, ఏడాది లేదా ఐదేళ్లయినా కొనసాగవచ్చు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు మన సైనిక సామర్థ్యం సరిపడా ఉండేలా చూసుకోవాలి" అని ఆయన సూచించారు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న సంఘర్షణల నేపథ్యంలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్న సైన్యం యొక్క ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికత అయిన 'సుదర్శన చక్ర' వ్యూహాన్ని నిర్మించేందుకు కమాండర్లు చొరవ తీసుకోవాలని రాజ్‌నాథ్ కోరారు. ఈ లక్ష్యాన్ని సాకారం చేసేందుకు వాస్తవిక కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు ఇప్పటికే ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాబోయే ఐదేళ్లకు మధ్యకాలిక, పదేళ్లకు దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన 'జై' (జాయింట్‌నెస్, ఆత్మనిర్భరత, ఇన్నోవేషన్) మంత్రం ప్రాముఖ్యతను ఆయన పునరుద్ఘాటించారు. ఆత్మనిర్భరత అనేది కేవలం నినాదం కాదని, అది మన దేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి అత్యంత కీలకమైన అవసరమని ఆయన పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్' విజయం మన బలం, వ్యూహం, స్వావలంబనకు నిదర్శనమని కొనియాడారు. రక్షణ రంగంలో భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధి కోసం ప్రైవేటు పరిశ్రమలు, విద్యాసంస్థలతో మరింత లోతైన భాగస్వామ్యం అవసరమని ఉద్ఘాటించారు.

# మందుల రీ-లేబులింగ్ తప్పనిసరి కాదు

(మొదటి పేజీ తరువాయి)
మందుల ప్యాకెట్లపై కొత్త ధరల స్టిక్కర్లను తప్పనిసరిగా అంటించాలన్న నిబంధనను రద్దు చేసింది. సెప్టెంబర్ 22లోపు మార్కెట్లోకి విడుదలైన స్టాక్‌ను వెనక్కి పిలవడం లేదా రీ-లేబులింగ్ చేయడం తప్పనిసరి కాదని ఫార్మాస్యూటికల్స్ విభాగం స్పష్టం చేసింది.
ఈ నెల ప్రారంభంలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో వైద్య పరికరాలపై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించిన విషయం తెలిసిందే. ఈ మార్పు నేపథ్యంలో, మార్కెట్లో ఉన్న పాత స్టాక్‌ను రీ-లేబుల్ చేయడం ఆచరణ సాధ్యం కాదని, ఇది ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని ఫార్మా పరిశ్రమ ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై స్పందించిన నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పీపీఏ) ఒక కీలక ప్రకటన జారీ చేసింది. పాత స్టాక్‌ను వెనక్కి పిలవాల్సిన అవసరం లేకుండా, సవరించిన ధరలతో కూడిన జాబితాను కంపెనీలు జారీ చేస్తే సరిపోతుందని తెలిపింది. ఈ కొత్త ధరల జాబితాను డీలర్లు, రిటైలర్లతో పాటు రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్లకు, ప్రభుత్వానికి అందించాలని సూచించింది. రిటైలర్లు తమ వద్ద ఆ జాబితాను వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని ఆదేశించింది. దీనివల్ల మందుల సరఫరాలో ఎలాంటి అంతరాయాలు ఉండవని, రోగులకు మందుల కొరత ఏర్పడదని ప్రభుత్వం భావిస్తోంది.
మరిన్ని సంస్కరణలు అవసరం: ఏఐఎంఈడీ
జీఎస్టీలో మరిన్ని సంస్కరణలు చేపట్టాలని అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ మెడికల్ డివైస్ ఇండస్ట్రీ (ఏఐఎంఈడీ) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేసింది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) రిఫండ్లలో ఉన్న పరిమితులు, ఇన్వర్టెడ్ డ్యూటీ సమస్యలను పరిష్కరించాలని కోరింది. సర్వీసులు, క్యాపిటల్ గూడ్స్‌పై చెల్లించిన ఐటీసీకి కూడా రిఫండ్ అనుమతించాలని, ఇన్‌పుట్స్‌పై ఒకే విధంగా 5 శాతం జీఎస్టీ విధించాలని సూచించింది.
ఏఐఎంఈడీ ఫోరమ్ కోఆర్డినేటర్ రాజీవ్ నాథ్ మాట్లాడుతూ, "ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్ వంటి దేశాల్లో ఇన్‌పుట్స్‌పై చెల్లించిన జీఎస్టీకి పూర్తి రిఫండ్ ఇస్తున్నారు. దీనివల్ల వ్యాపారాలకు ఆర్థిక ఇబ్బందులు తప్పుతాయి. మన దేశంలోనూ ఇలాంటి సంస్కరణలు తీసుకువస్తేనే ఆరోగ్య సంరక్షణ ఖర్చులు తగ్గుతాయి... 'మేక్ ఇన్ ఇండియా' బలోపేతం అవుతుంది" అని అభిప్రాయపడ్డారు.

# సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

## మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి - సాగర్ నియోజకవర్గ భూ సమస్యలపై సమీక్ష

## రెవెన్యూ, అటవీ అధికారులకు మంత్రి పొంగులేటి సూచన



హైదరాబాద్**సెప్టెంబర్16 (జర్నలిస్ట్ వార్త)::** పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో మంగళవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖతో కలిసి మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్. లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు క్లెయిమ్ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 23వేల ఎకరాలో సర్వే నిర్వహించగా అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేగాక ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు- గుర్తించి వారి పాసు పుస్తకాలను రద్దుచేశామని తెలిపారు. వీరికి రైతు భరోసా, రైతు భీమా తదితరాలను రద్దు చేశామన్నారు. సర్వేలో భాగంగా 7వేల ఎకరాలు అటవీ భూమిని గుర్తించామని, ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# ప్రిజన్ డ్యూటీమీట్ విజేతలకు సీఎం అభినందనలు



హైదరాబాద్**సెప్టెంబర్16 (జర్నలిస్ట్ వార్త)::** 7వ ఆలిండియా ప్రిజన్ డ్యూటీ మీట్‌లో వివిధ పోటీలలో పతకాలు సాధించిన వారిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలతో జరిగిన పోటీలలో 133 పతకాల్లో 28 సాధించారు. ఇందులో 21 బంగారు, 4 రజతం, 3 కాంస్యంపతకాలను తెలంగాణ కైవసం చేసుకున్నది. ఈ కార్యక్రమంలో హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, జైళ్ల విభాగం డీజీ సౌమ్య మిశ్రా, ఐజీ మురళి బాబు, వరంగల్ రేంజ్ డీఐజీ సంపత్, ఎస్పీలు శివ కుమార్ గౌడ్, కళాసాగర్, డ్యూటీ- మీట్ పోటీ విజేతలు పాల్గొన్నారు.

# సమాజంలో మహిళల పాత్ర కీలకమైనది

(మొదటి పేజీ తరువాయి)
మంగళవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన తెలంగాణ సెక్రటేరియట్ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశంలో మంత్రులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సభ్యులుగా ఎన్నికైన మహిళ ఉద్యోగులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ, మహిళలకు ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ విధి నిర్వహణలో అద్భుతంగా ప్రభుత్వ ఉద్యోగంలో రాణిస్తున్నారని, మహిళకు ఉద్యోగం అంటేనే అదనపు బాధ్యత, ఒకవైపు కుటుంబ బాధ్యతలు మరొకవైపు వృత్తి బాధ్యతలు.. రెండిటిని ఏకకాలంలో నెరవేర్చుతున్న మహిళా ఉద్యోగులను ప్రశంశించారు. కుటుంబ బాధ్యతలు, వృత్తి బాధ్యతల్లో మహిళలు నిత్యం ఒత్తిడిలకు గురువుతున్నారని, వారి ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కూడా చూసుకోవాలన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను చర్చించేందుకు మహిళ ఉద్యోగులందరితో ఈనెల 22న రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు- చేసి వారు ఇచ్చే సూచనలు, సలహాల మేరకు ఒక నూతన మహిళా పాలసీని తేవడానికి పరిశీలిస్తున్నట్లు- మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు 67 లక్షల మంది మహిళలతో పని చేస్తున్నాయని వివిధ రంగాలలో మహిళా స్వయం సహాయక బృందాలు అద్భుతాలు సృష్టిస్తున్నారని, ఇటీ-వలనే మహబూబ్ నగర్ జిల్లాలో పెట్రోల్ బంకుల నిర్వహణ ద్వారా కేవలం ఒక నెలలో 13 లక్షల రూపాయలు అర్జించారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలు, పథకాలు విజయవంతం కావడానికి ప్రభుత్వ ఉద్యోగుల కృషి కీలకమని మంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణ సెక్రటేరియట్ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ లోగో ను ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు రమాదేవి, సంఘం సభ్యులు శైలజ, మంగ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

(మొదటి పేజీ తరువాయి)
ట్రేడర్స్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జీఎస్టీ పన్నుల తగ్గింపు, దాని ప్రయోజనాలు ప్రజలకు ఎలా చేరాలనే అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విధానపరమైన నిర్ణయాలు ఎన్ని తీసుకున్నా.. వాటి ప్రయోజనాలు సామాన్య ప్రజలకు అందాలని ఆయన అన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నప్పటికీ, ఈ నిర్ణయం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే తీసుకున్నామని తెలిపారు. మధ్యతరగతి ప్రజలు, రైతులకు ఉపయోగపడే వస్తువులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గించిన వస్తువుల ధరల వివరాలను వ్యాపారులు తప్పనిసరిగా డిస్‌ప్లే చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. షోరూమ్‌ల ముందు కచ్చితంగా రేట్ల ధర పట్టికలు పెట్టాలని.. అప్పుడే, ప్రజలకు ప్రభుత్వ నిర్ణయంపై అవగాహన వస్తుందని ఆయన కోరారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశంపైన అయినా చర్చించడానికి సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. వ్యాపారస్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, తక్షణమే స్పందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో వ్యాపారులు కలిసి పనిచేసి జీఎస్టీ సవరణ ప్రయోజనాలను ప్రజలకు చేర్చాలని ఆయన కోరారు.

# తెలంగాణలో అసమర్థపాలన

(మొదటి పేజీ తరువాయి)
గతంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిన ఘటనలో ఆరుగురి మృతదేహాలను ఇప్పటికీ గుర్తించలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని అన్నారు. కనీసం తమ ఆప్తులను చివరి చూపు కూడా చూసుకోలేని ఆ బాధిత కుటుంబాల ఆవేదన, గుండెకోత మానవత్వం లేని కాంగ్రెస్‌కు వినిపించడం లేదా? అని ఆయన ప్రశ్నించారు. నాలాల్లో బలి అయిన ముగ్గురి మృతదేహాలను కూడా గుర్తించకపోతే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని కేటీఆర్ హెచ్చరించారు.

# కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపట్టండి

## కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి

**సత్తుపల్లి/సెప్టెంబర్ 16(జర్నలిస్ట్ వార్త):** డిల్లీలో కలిసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ స్థాపనపై చొరవ తీసుకోవాలని రాంమోహన్ కు రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి తుమ్మల భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఎయిర్ పోర్ట్ ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.మంగళవారం నాడు డిల్లీలో రాంమోహన్ నాయుడు ను కలిసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం పై చర్చించారు.కొత్తగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేయగానే స్పందించి ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం సివిల్ ఏవియేషన్ తరపున ఫీజుబులిటీ సర్వే చేసినందుకు రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.ఫీజుబులిటీ సర్వే లో ప్రతిపాదిత స్థలం ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం అనువుగా లేనందున మరో స్థలం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేశామని అక్కడ



త్వరగా ఫీజుబులిటీ సర్వే చేసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రి రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్య గా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు.జాతికి వెలుగులు అందించే సింగరేణి గనులు.. హెవీ వాటర్ ప్లాంట్..ఐటీసీ బీ.పీ.ఎల్ సంస్థలతో పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అటవీ ప్రాంతంతో ఎకో టూరిజం కు కేరాఫ్ గా నిలిచింది.దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కొత్తగూడెం లో ఏర్పాటు చేశాం.గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల పారిశ్రామికంగా విద్యా పరంగా టూరిజం పరంగా జిల్లా ఎంతో పురోగతి చెందే అవకాశం ఉందని, దేశ విదేశాల నుంచి భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం లో చొరవ తీసుకోవాలని రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల సవివరంగా తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చేపట్టాల్సిన పనులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. తెలుగు బిడ్డైన రాంమోహన్ నాయుడు చొరవతో కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కల సాకారం కానుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.

# జర్నలిస్టులను తిడితే జైలు శిక్ష

## అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు



**మహబూబాబాద్ భ్యూరో/ సెప్టెంబర్16(జర్నలిస్ట్ వార్త):** భారతదేశంలోని వర్కింగ్ జర్నలిస్టులనుగానీ, పాత్రికేయులను బెదిరించినా, తిట్టినా లేదా కొట్టినా 50వేల రూపాయల జరిమానా మరియు ఐదేండ్లు కఠిన కారాగార శిక్షకు అర్హులవుతారని సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఓ కేసు విచారణ సందర్భంగా ఈ విషయం స్పష్టం చేసింది. ఈ సంచలన తీర్పుతో పలువురు జర్నలిస్టులు తమ వృత్తిపరంగా ఎలాంటి భయాందోళనకు గురికాకుండా నిర్భయంగా ప్రజలకు వాస్తవ సమాచారం అందించే అవకాశం ఉంటుందని జర్నలిస్టు సంఘాల నేతలు సీనియర్ జర్నలిస్టులు పేర్కొన్నారు. వృత్తిపరంగా స్వేచ్ఛ, మరియు రక్షణ ఉన్నప్పుడే తమ విధులను సక్రమంగా నిర్వర్తించగలరని, సుప్రీంకోర్టు తీర్పుతో జర్నలిస్టులు తమ విధి నిర్వహణ భయభ్రాంతులకు గురి కాకుండా అంకితభావంతో ప్రజలకు వాస్తవాలను తెలియజేస్తారని జర్నలిస్టు సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన రవీందర్ రెడ్డి



**రాయపర్తి/సెప్టెంబర్ 16(జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలంలోని మైలారం గ్రామానికి చెందిన హాసన్,గణేష్ కుంట తండా చెందిన సాయి ప్రేమ్, బందనపల్లి గ్రామానికి చెందిన కౌడగాని రమ లకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు సంజీవని వంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ఉల్లె%శీ%గల యాదగిరి,మండల యూత్ అధ్యక్షుడు కళ్యాణ్ గౌడ్, మునావత్ రవి,ఎల్లారెడ్డి,కిషన్ నాయక్,జలగం యాకయ్య,బసటి కిషన్,దేదావత్ రామ,వీరు, యాకుబ్,యాకయ్య, ప్రవీణ్, నిమ్మా తదితరులు పాల్గొన్నారు.

# కుంగిన కల్వర్టును సందర్శించిన పంచాయతీ రాజ్ అధికారులు



**బయ్యారం/సెప్టెంబర్ 16( జర్నలిస్ట్ వార్త):**మండలంలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు భీమ్లాతండా కంబాలపల్లి వెళ్లే మార్గమధ్యలో కొత్తూరు సమీపంలో ఉన్న కల్వర్ట్ రోడ్డు భూమిలోకి పూర్తిగా కుంగిపోయింది. దీంతో అటువైపు వెళ్లే పలు గ్రామాలకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి.సంఘటన ప్రాంతాన్ని మంగళవారం పంచాయతీరాజ్ ఈఈ విద్యాసాగర్,డిఈ వాసు,ఏఈ అనిల్ పరిశీలించి మరమ్మతులు సత్వరమే చేపట్టి వాహనాల రాక పోకలకు అంతరాయం లేకుండా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మధుకర్ రెడ్డి,రమేష్,బిక్షం,భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ జిల్లా కమిటీ ఫోరం ఉపాధ్యక్షురాలుగా బాగం నీరజ

**కల్లూరు/సెప్టెంబర్16(జర్నలిస్ట్ వార్త):** ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఫోరం జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైనా భాగం నీరజ ప్రభాకర్ చౌదరి. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ ప్రధాన అనుచరురాలు కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి వ్యవసాయ మార్కెట్ జిల్లా ఫోరం ఉపాధ్యక్షులుగా నియమి తులైనందుకు కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో కూడా మీరు ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించాలి

### -ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి శరత్.

**రాయపర్తి/సెప్టెంబర్ 16(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి శరత్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మండల సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనంతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదేళ్ల శరత్ మాట్లడుతూ స్థానిక పాఠశాలలో సమస్య లను పరిష్కరించాలని ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పనులను చేపట్టినప్పటికీ అవి పూర్తి కాలేదని ఆరోపించారు. కొన్ని చోట్ల సగం పనులు పూర్తయినప్పటికీ మిగతా పనులు పూర్తిగా కాకుండా పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. మౌలిక సదుపాయాలు లేని కారణంగా ప్రభుత్వ పాఠశాలలో మంచినీరు మరుగుదొడ్లు లాంటి కనీస వసతులు కూడా లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి భరత్, నిఖిల్,మహేష్,రాకేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు




# గంజాయి నిర్మూలనకు ప్రత్యేక బృందాలు

### -భూపాల్ పల్లి ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్



**భూపాలపల్లి/సెప్టెంబర్16 (జర్నలిస్ట్ వార్త):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ఐపీస్ జిల్లాలో గంజాయి సహా నిషేధిత మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇటీవల మాదకద్రవ్యాల వినియోగం, వ్యాపారం, సాగు విస్తరిస్తున్న పరిస్థితిని పరిగణలోకి తీసుకుని వాటిని అరికట్టేందుకు సమగ్ర వ్యూహరచనతో చర్యలు ప్రారంభించారు.ఈ క్రమంలో ప్రతి సర్కిల్ పరిధిలో ఒక్కో ప్రత్యేక బృందాన్ని, అదనంగా భూపాలపల్లి టౌన్ పరిధిలో మరొక బృందాన్ని ఏర్పాటు చేసి, మొత్తం ఐదు ప్రత్యేక బృందాలను నియమించారు. ఈ బృందాలు తమ పరిధిలో గంజాయి వినియోగం జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోవడం, సాగు జరుగుతున్న పొలాలను వెలికితీయడం, సరఫరా మార్గాలను అడ్డుకోవడం, వ్యాపార వలయాలను ఛేదించడం, అలాగే వినియోగదారులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం వంటి కీలక బాధ్యతలు నిర్వర్తించనున్నాయి.ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే ఐపిఎస్ మాట్లాడుతూ, "మాదకద్రవ్యాలు సమాజానికి ప్రమాదకరం. ఇవి యువతను, కుటుంబాలను దారి తప్పించి సమాజ శాంతి, భద్రతలకు ముప్పు తెస్తాయి. వాటిని నిర్మూలించడం పోలీసుల ప్రథమ కర్తవ్యంగా భావిస్తున్నాం. ఇందులో ప్రజల సహకారం అత్యంత అవసరం. ఎవరైనా సమాచారం ఇవ్వాలనుకుంటే ఎలాంటి భయం లేకుండా పోలీసులను సంప్రదించవచ్చు. సమాచారం ఇచ్చే వారి గోప్యత పూర్తిగా రక్షించబడుతుంది" అని స్పష్టం చేశారు, జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల నిర్మూలన కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల స్థాయిలో ప్రత్యేక ప్రచారాలు నిర్వహించి, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను ప్రజలకు వివరించడం ద్వారా యువతను వాటి బారిన పడకుండా కాపాడేందుకు పోలీసులు కృషి చేయనున్నారని ఎస్పీ తెలిపారు.

# పట్టాదారు పాస్ పుస్తకం లేని రైతులకు యూరియా ఇవ్వాలి

### -బాలాజీ పేట రైతులు తాసిశీల్దార్ కి వినతి పత్రం.



**బయ్యారం/సెప్టెంబర్ 16 ( జర్నలిస్టు వార్త):**
బయ్యారం మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం కావడంతో గిరిజనేతర, గిరిజన రైతులకు అనేక మందికి సాగు భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు లేవని సొసైటీ నిర్వాహకులు,వ్యవసాయ అధికారులు, పట్టా పుస్తకం లేని రైతులకు యూరియా ఇవ్వడం లేదని బాలాజీ పేట రైతులు మంగళవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.పట్టాదారు పాస్ పుస్తకాలు లేకుండా యూరియా పంపిణీ చేయాలని తమ పంటలను కాపాడాలని తాహశీల్దార్ నాగరాజును వేడుకున్నారు.అనంతరం వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్,కోడి శ్రీనివాస్,గుండ గాని రామనాథం,మాజీ సర్పంచ్ లకవత్ వెంకన్న,గండు సత్యం,ఆకుల శ్రీనివాస్,వేల్పుల యాలాద్రి,గండు పెద్ద శీను,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# నాగన్నను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు



**తల్లాడ/సెప్టెంబర్16(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వైరా మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ వేమిశెట్టి నాగన్న ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వారి స్వగృహం లో పరామర్శించి వారి ఆరోగ్య విషయాలను గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని చెప్పి ఆరోగ్యపరంగా తగు సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ కటికి కిరణ్ కుమార్, కేతేపల్లి భాస్కరరావు, నంబూరి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో 80 సంవత్సరాల నుంచి ఘనంగా నిర్వహిస్తున్న ఉట్ల పండగ

- ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది - భక్తుల కీర్తనలతో గ్రామమంతట పండగ వాతావరణం
- కృష్ణ%-%బలరామ వేషధారణలు భక్తులను అలరించాయి - గ్రామ వీధులలో ఉట్ల కోట్టుకు యువత ఆనందోత్సాహం









**గణపురం/సెప్టెంబర్16(జర్నలిస్ట్ వార్త):**
గణపురం: మండల కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మంగళవారం ఉట్ల పండగ ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఉదయం నుంచి ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. గ్రామ వీధులన్నీ వందనాల గీతాలతో మార్మోగాయి. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ కృష్ణవేషధారణలతో ఉత్సవాన్ని అలంకరించారు. మధ్యాహ్నం శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి ఆలయంలో మొదటి ఉట్టి కోట్టి వేడుకను ప్రారంభించారు. ఆ సమయంలో భక్తులు "గోవిందా%ో% గోపాలా" అంటూ కీర్తనలు గంభీరంగా ఆలపించగా, వాతావరణం పల్లకీ ఉత్సవంలా మారిపోయింది. తాళపత్ర చప్పట్లు, తాళాల ఘంటికలు, డప్పుల మ్రోగింపులు ఏకకాలంలో మార్మోగి, గ్రామానికంతటి పండుగ హరిత కాంతిని చేర్చాయి. ఆలయ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్, అర్చకులు ముసునూరి నరేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. వేషధారణలతో మెప్పించిన యువకులు కృష్ణబలరాముల రూపంలో భక్తులను ఆకట్టుకున్నారు. అనంతరం గ్రామ వీధుల్లో ఏర్పాటు చేసిన ఉట్లను ఢీకొడుతూ యువత ఆనందోత్సాహాలతో సంబరాలు జరిపారు.వేషాధారణలో మెప్పించిన యువకులు రావుల సురేష్, దిండు బద్రి, కమిటీ సభ్యుడు మాదాసు మొగిలి గౌడ్, గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు విస్తృతంగా పాల్గొని భక్తి గీతాలతో, నృత్యాలతో ఘనంగా ఉత్సవాన్ని నిర్వహించారు. "హరే రామ, హరే కృష్ణ" నినాదాలు మారుమ్రోగగా, గణపురం ఆనందమయంగా ముస్తాబైంది.

# నిత్యం ప్రజా జిల్లా పాలనపై .. ఫోకస్ పెడుతున్న జిల్లా కలెక్టర్.

**అధికారుల సమన్వయంతో రైతులందరికీ యూరియా అందించే విధంగా కృషి చేస్తాం**

**మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**




**మహబూబాబాద్ భ్యూరో/ సెప్టెంబర్16(జర్నలిస్ట్ వార్త):** జిల్లాలో యూరియా కొరత తో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా జిల్లా అధికారులను సమన్వయపరిచి రైతులందరికీ యూరియా సరఫరా అయ్యే విధంగా జాగ్రత్తలు పాటిస్తూ జిల్లా అధికారుల సమన్వయంతో యూరియా పంపిణీ కార్యక్రమాలు,ఇతర పాన వ్యవహారాల పై గత వారం రోజులుగా విశ్రమించ కుండా, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ, ప్రజాపాలనను పరుగులు పెట్టిస్తున్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ మరిపెడ మండలంలోనీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయలను పర్యటించారు,మరిపెడ మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యూరియా పంపిణీ కేంద్రాన్ని సందర్శించి సరఫరా చేస్తున్న ప్రక్రియను పారదర్శకంగా చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి ఒక రైతుకు అందే విధంగా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని, సూచించారు. వచ్చిన రైతులకు నీడ, మంచి నీటి, వసతులు కల్పించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ చెయ్యాలని సూచించారు,యూరియా అమ్మకాల రిజిస్టర్ ఎప్పటికి అప్పుడు నమోదు చెయ్యాలని యూరియా పంపిణీ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.మరిపెడ మండలంలో గిరిపురంలో ఉన్న కేజీబీవీ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు, హాస్టల్లోని డైనింగ్ హాల్, స్టోర్ గది, కిచెన్ షెడ్, పరిసరాలను పరిశీలించారు, పిల్లలకు షెడ్యూలు ప్రకారం సూచించిన విధంగా బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్, వైద్య పరీక్షలు, ప్రతి సబ్జెక్టు పై అవగాహన డిజిటల్ తరగతులు క్రీడా సాంస్కృతిక విభాగాలలో శిక్షణలో అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడిఏ విజయ్ చందర్, స్థానిక తహశీల్దార్ కృష్ణవేణి, తదితరులు ఉన్నారు.

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, ప్రాథమిక సహకార వ్యవసాయ సొసైటీ నరసింహులపేట, పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నరసింహుల పేటను సందర్శించారు,

# యూరియా విషయంలో రైతులను తప్పుదోవ పట్టించొద్దు-ప్రణవ్..


**- యూరియా విషయంలో ఈటెల వ్యాఖ్యలు సరికాదు.**

**- యూరియా కొరత పాపం కేంద్రానిదే.**

**- రాజకీయాలకంటే రైతుల ప్రయోజనాలు మాకు ముఖ్యం.**

**- యూరియా పై కేటీఆర్ వ్యాఖ్యలు హాస్యాస్పదం..**

**- హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ప్రణవ్.**





**హుజురాబాద్ సెప్టెంబర్/సెప్టెంబర్16(జర్నలిస్ట్ వార్త):** యూరియా విషయంలో బీఆర్ఎస్,బీజేపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని,యూరియా పాపం కేంద్ర ప్రభుత్వానిదేనని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 2 పట్టణాలు,5 మండలాల చెందిన 54,31,500/- విలువ చేసే 147 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రాలకు యూరియా సరఫరాచేసేది కేంద్ర ప్రభుత్వం అని ఆది బీజేపీ ఎంపీలే చెప్పారని దానికి విరుద్ధంగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని,కేవలం తెలంగాణనే కాకుండా పక్కన ఉన్న బీజేపీ,ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ లో కూడా యూరియా కొరత ఉందని దానికి ఈటెల రాజేందర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రణాళికబద్దంగా యూరియా సరఫరా కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని, ఇప్పుడు కూడా పంపామని కేంద్రం నుండి రావాల్సిన యూరియా ఇవ్వలేదని అన్నారు.మరోవైపు బీఆర్ఎస్ నాయకుడు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యూరియా విషయంలో పిట్ట కథలు చెప్తున్నారని,వారి మాటలు చూస్తే బీజేపి,బిఆర్ఎస్ ములాఖాత్ బయటపడుతుందని, కేటీఆర్ వ్యాఖ్యలు కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో అవినీతి జరిగిందని బహిరంగంగా ఒప్పుకున్నారని,కాళేశ్వరం విషయంలో చిన్న స్థాయి ఉద్యోగి దగ్గరే వందల కోట్లు దొరికితే ప్రాజెక్ట్ రూపకర్త అని చెప్పే కేసీఆర్,కేటీఆర్ దగ్గర ఇంకా ఎన్ని కోట్లు దొరుకుతాయి అని ప్రశ్నించారు.మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని దానికి అనుగుణంగా రైతులకు ఇబ్బందులు కలగుకుండా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇప్పటికే కేంద్రానికి లేఖలు రాశారని 50వేల మెట్రిక్ టన్నుల యూరియా తెచ్చుకున్నారని మళ్ళీ యూరియా కోసం అడిగారని అన్నారు.రైతుల విషయంలో బిఆర్ఎస్,బీజేపీ చేస్తున్న రాజకీయం కాంగ్రెస్ ప్రభుత్వం చేయబోదని రాజకీయాల కంటే రైతుల సంక్షేమం ప్రయోజనమే మాకు ముఖ్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దుప్పి పై కుక్కల దాడి.. రక్షించిన సిబ్బంది



**సత్తుపల్లి/సెప్టెంబర్16(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి నీలాద్రి అర్బన్ పార్క్ నుండి జనావాసాలు లోకి వచ్చిన జింక పై కుక్కలు దాడి చేశాయి. ప్రాణాలు కాపాడుకొనే ప్రయత్నం లో జెవి ఆర్ ఓసి మొయిన్ గేట్ వద్దకు చేరుకుంది. అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది కుక్కలను తరిమి జింక ప్రాణాలు కాపాడారు.అనంతరం జింక కు ప్రథమ చికిత్స చేసి, అటవీ శాఖ సిబ్బంది కి సమాచారం అందించారు. అటవీ శాఖ సిబ్బంది జింకను అర్బన్ పార్క్ అడవి ప్రాంతంలో వదిలివేశారు. జింకను కాపాడిన సిబ్బంది నీ అభినందించారు.ద

## సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి



**రాయపర్తి/సెప్టెంబర్ 16(జర్నలిస్ట్ వార్త):** సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్ ఐ ముత్యం రాజేందర్ అన్నారు.మంగళవారం మండలంలోని కొత్తూరు గ్రామంలోకి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కులు వచ్చిన విద్యార్థి గొప్పవాడు కాదని వ్యక్తిత్వం ఉన్నవారే గొప్పవారని అన్నారు.సైబర్ క్రైమ్ అనేది పర్సనల్,ఫైనాన్షియల్ నేరాలు ఎలా జరుగుతాయో వివరించారు.గుర్తు తెలియని వ్యక్తులకు వ్యక్తి గత వివరాలను తెలుపరాదని అన్నారు.సైబర్ నేరాలపై తల్లిదండ్రులకు వివరించాలి అన్నారు.మన మొబైల్ ఫోన్లకు వచ్చే గుర్తు తెలియని ఓటిపిలను ఓపెన్ చేయరాదని అన్నారు.మానవ అక్రమ రవాణా, మత్తు పదార్థాల వినియోగం, అనుమానాస్పద వ్యక్తులు, టీజింగ్ జరిగినప్పుడు భయపడకుండా 100 కు డయల్ తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు జయంతి వేడుకలు

**- సైదాపూర్ క్రాస్ రోడ్ లో తాత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రణవ్.**

**- సింగాపురం నుండి డిల్లీ దాకా ఎదిగిన రైతు బిడ్డ.**

**- రాజ్యసభ సభ్యుడిగా హుజూరాబాద్ ప్రాంతానికి ఎనలేని సేవలు.**

**- జయంతి వేడుకలకు భారీగా హాజరైన కాంగ్రెస్ శ్రేణులు.**




**హుజురాబాద్/సెప్టెంబర్16 (జర్నలిస్ట్ వార్త):** హుజురాబాద్ ప్రాంత బిడ్డగా ఈ ప్రాంత అభివృద్ధికి ముఖ్యంగా త్రాగునీటికి,విద్య పరంగా అనేక సేవలు రాజేశ్వర్ రావు అందజేశారని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు మాజీ రాజ్యసభ సభ్యులు స్వర్గీయ వొడితల(సింగాపురం) రాజేశ్వర్ రావు జయంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.సైదాపూర్ క్రాస్ రోడ్ లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జయంతి సందర్భంగా వివిధ మండలాల నుండి వచ్చిన కాంగ్రెస్ నాయకులు,అభిమానులను ఆప్యాయంగా పలకరించారు ప్రణవ్.ఈ సందర్భంగా ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.తాత ఆశయాలను కొనసాగిస్తూ,విద్య ఉద్యోగ కల్పనలో మొదటి స్థానంలో ఉంచుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# ప్రకృతి విపత్తు ల నిర్వహణ కు పరికరాలు అందజేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం బ్యూరో /సెప్టెంబర్16(జర్నలిస్ట్ వార్త):** ప్రకృతి విపత్తుల నిర్వహణకు రక్షణ సామాగ్రిని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తహసీల్దార్లకు అందజేశారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, విపత్తులో రక్షణకు ఉపయోగించే సామాగ్రిని తహసీల్దార్లకు అందజేస్తు, ఇట్టి సామాగ్రిని భద్రపరిచి, విపత్తు సమయంలో వినియోగించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, తహశీల్దార్లు రాంప్రసాద్, అరుణ, శ్వేత, కలెక్టరేట్ పర్యవేక్షకులు శర్మ, అధికారులు, తదితరులు ఉన్నారు.

# బతుకమ్మ, దసరా పండుగలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చెయ్యాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




**భూపాలపల్లి/సెప్టెంబర్16(జర్నలిస్ట్ వార్త):** బతుకమ్మ, దసరా పండుగలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చెయ్యాలనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం నుండి ఈ నెల 21వ తేది నుండి అక్టోబర్ 2వ తేది వరకు జరుగనున్న బతుకమ్మ, దసరా సంబురాలపైరెవెన్యూ, పోలీస్,పంచాయతి రాజ్, విద్యుత్తు, ఇరిగేషన్, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్,తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపిఓలు, జిల్లా అధికారులతో ఐడిఓసి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ, దసరా చాలా పెద్ద పండుగలని తెలిపారు. పూలను బతుకమ్మలుగా పేర్చి ఆట, పాటలతో ఘనంగా జరుపుతారని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మహిళలు బతుకమ్మలు ఆడిన తరువాత చెరువుల్లో నిమజ్జనం చేస్తారని, ఆయా ప్రాంతాలను గుర్తించి రక్షణ ఏర్పాట్లు చేయాలని సూచించారు. బతుకమ్మ ఘాట్ల వద్ద విద్యుత్ సౌకర్యం, బారికేడ్లు, పోలీస్ బందోబస్తు, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని తెలిపారు. ఏర్పాట్లుపై ఆయా శాఖల అధికారులు ముందుగానే బతుకమ్మ ఘాట్లు పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. నిమజ్జనం చేసేందుకు లోతుగా వెళ్లకుండా రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. 20 వ తేది వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.పండుగలు ప్రజల ఆచార సంప్రదాయాలకు ప్రతిబింబమని ఎలాంటి ఇబ్బందులు రాకుండా పటిష్ట మైన ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. చిన్నారులు, పెద్దలు అధికంగా పాల్గొనే ఈ పండుగల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ముఖ్యంగా పరి శుభ్రత, తాగునీటి సరఫరా, విద్యుత్, రవాణా, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులు కట్టుదిట్టమైన ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పోలీస్ అధికారులు స్థానిక స్థాయిలో పర్యవేక్షణ చేసి, సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, విద్యుత్తు ఎస్ ఈ మల్చూర్ నాయక్, ఇరిగేషన్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు, ఎంపీవోలు, సబ్ ఇన్స్పెక్టర్స్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమానికి గురైన గ్రంథాలయం

## రోడ్డెక్కిన గ్రంథాలయ యజమాన్యం

### గ్రంథాలయాన్ని పట్టించుకోని ప్రభుత్వం



**నర్సంపేట/సెప్టెంబర్16 (జర్నలిస్ట్ వార్త):** స్థానిక నర్సంపేటలోని అంగటి రోడ్లో నిరసన నిర్వహించడం జరిగినది ఇట్టి విషయం గురించి గ్రంథాలయ యాజమాన్యం మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం లో ఉన్న గ్రంథాలయం, మహిళా మండలి భవనం ముందు అనుమతి లేకుండా డబ్బాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఏర్పాటుచేసిన డబ్బాలవల్ల గ్రంథాలయంలో ఉన్న విద్యార్థులు నిరుద్యోగులకు తీవ్ర ఇబ్బంద్ది కలుగుతుందని వేడుకున్నారు వాటిని తొలగించాలని గ్రంథాలయ యాజమాన్యం,మహిళా మండలి సభ్యులు కలిసి రోడ్డుమీద నిరసన తెలపడం జరిగింది ఈ డబ్బాలను తొలగించాలని గ్రంథాలయ స్థలాన్ని మహిళా మండలి భద్రత భవన స్థలాన్ని కాపాడాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రాజు, ప్రేమ్,సంతోష్,గణేశ్,అలేఖ్య,మౌనిక, ప్రవలిక,సందీప్,ఎనోష్,రాకేష్,సునీల్,కార్తీక్, మహిళ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల అభివృద్దే లక్షం

### వర్ధన్నపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య



**వర్ధన్నపేట/సెప్టెంబర్16(జర్నలిస్ట్ వార్త):**పేద ప్రజల అభివృద్దే లక్షంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వర్ధన్నపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య అన్నారు. మంగళవారం వర్ధన్నపేట నియోజకవర్గం, రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరం ప్రీతం, జిల్లా అధ్యక్షులు తూల రవి ఆదేశాల మేరకు నల్లబెల్లి గ్రామంలో ఎస్సీ సెల్ గ్రామ కమిటీని ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు.నల్లబెల్లి గ్రామ. ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులుగా బిర్రు భాస్కర్ ని ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షులు బిరు మధు ప్రధాన కార్యదర్శి బిర్రు చందర్ కోశాధికారి బిరు రాజు కార్యదర్శి బిరు బిక్షపతి గార్లను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో నల్లబెల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటికాయల దిలీప్ పాల్గొన్నారు.

# తప్పుడు ఆరోపణలు సరికాదు...

**వర్ధన్నపేట /సెప్టెంబర్16(జర్నలిస్ట్ వార్త):**
వర్ధన్నపేట మండలం లోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరుగుతున్నా అక్రమాలకు తమకు ఎలాంటి సంబంధం లేదని బి ఆర్ ఎస్ నాయకుడు మాజీ మున్సిపల్ వైస్ చేర్మెన్ ఎలందర్ రెడ్డి అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలో తమాపై తప్పుడు ఆరోపణలతో తప్పుడు వినతి పత్రం అందజేశారాని తెలిపారు. తమకు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. సమాజంలో తమకంటూ మంచి పేరు ఉందని కావాలని కొందరు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని, నేనంటే ఏంటో వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు తెలుసనీ గుర్తు చేశారు. ఇలాంటి ఆరోపణలు మరో మారు రిపీట్ చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బాధ్యత తో తమపని తాము చేసుకోవడం జరుగుతుందని వివరించారు. తమ రాజకీయ్య జీవితంలో పేద ప్రజలకోసం అనేక సేవలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. వర్ధన్నపేట మున్సిపల్ వైస్ చేర్మెన్ గా బాధ్యత చేసిన సమయంలో పట్టణ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసిన సంగతి అందరికి తెలిసిందేనని పేర్కొన్నారు.గడిచిన 10సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో వర్ధన్నపేట పట్టణంలో అన్ని అభివృద్ధి చేశామని తెలిపారు.

# నేడు ప్రజాపాలన దినోత్సవం


### పబ్లిక్ గార్డెన్‌లో జెండా ఎగురేయనున్న సిఎం




హైదరాబాద్,/**సెప్టెంబర్16(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ విమోజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 17వ తేదీ బుధవారం నాడు ప్రజా పాలన దినోత్సవం నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో ఆయా జిల్లా ఇంచార్జ్ మంత్రి జాతీయ జెండా ఎగురవేయాలని ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసింది. సిఎం రేవంత్ రెడ్డి సైతం 17వ తేదీన రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జాతీయ జెండా ఎగురవేయనున్నారు. పబ్లిక్ గార్డెన్ జరిగే కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి సందేశం ఇస్తారు. డిప్యూటీ–సిఎం భట్టి విక్రమార్క ఆయన సొంత జిల్లా ఖమ్మంలో జెండా ఆవిష్కరించనుండగా మంత్రులు వివేక్ మెదక్ జిల్లాలో, కొండా సురేఖ, వరంగల్‌లో, అడ్లూరి లక్ష్మణ్, కరీంనగర్‌లో, భద్రాద్రి కొత్తగూడెం తుమ్మల నాగేశ్వరరావు, మహబూబ్‌నగర్ జూపల్లి కృష్ణారావు, ములుగు సీతక్క, రంగారెడ్డిలో శ్రీధర్‌బాబు, సంగారెడ్డిలో దామోదర రాజనర్సింహ తదితరులు జెండా ఎగురేయనున్నారు. సెప్టెంబర్ 17వ తేదీని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తుండగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తోంది.

# అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం

## నర్సంపేట డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ మల్లం నవీన్




**నర్సంపేట/సెప్టెంబర్16 (జర్నలిస్ట్ వార్త): ౧**
నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో రసాయన శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన డాక్టర్ కందాల సత్యనారాయణ, డాక్టర్ బద్రు భూక్య సమన్వయకర్తలుగా అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం( ఓజోన్ డే) పురస్కరించుకొని సింపోజియం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటీ రసాయన శాస్త్రం విభాగం డీన్ ప్రొఫెసర్ జి. హనుమంతు, పింగిలి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లెఫ్టినెంట్ డాక్టర్ బత్తిని చంద్రమౌళి పాల్గొని తమ అమూల్యమైన సందేశాలు విద్యార్థులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ ఓజోన్ పొర పరిరక్షణ ప్రతి ఒక్కరి యొక్క బాధ్యత, ఓజోన్ పొర లేకపోతే మానవాళి యొక్క మనుగడే సాధ్యం కాదు. అతినీలలోహిత కిరణాల నుంచి ప్రాణకోటిని కాపాడుతున్నది ఓజోన్ పొర కావున దానిని కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ సైన్స్ డీన్ ప్రొఫెసర్ జి హనుమంతు మాట్లాడుతూ సూర్యుని నుంచి వెలువడే కిరణాలు నేరుగా భూమిపై పడకుండా అందులో ఉండే అతినీలలోహిత కిరణాలు ఓజోన్ పొర సంగ్రహించి, ప్రాణకోటికి వాటిల్లే ముప్పు నుంచి కాపాడుతుంది. మోటారు వాహనాలు పెరగడం, పరిశ్రమల కాలుష్యం, అధిక శాతం మంది ఏసీలను వినియోగించడం వలన ఓజోన్ పొర క్షీణత కు కారణాలని తెలిపారు. పింగిలి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళి ఉపన్యసిస్తూ ఓజోన్ పొర క్షీణించిపోతోందని అంటార్కిటిక ప్రాంతంలో ఓజోన్ పొరకు రంధ్రం ఏర్పడిందని శాస్త్రవేత్తలు గుర్తించిన తరువాత 1987లో మాంట్రియల్ ప్రొటోకాల్ లో, ఓజోన్ పొర క్షీణత విషయాలను తెలిపింది. ఓజోన్ పొరను దెబ్బతీస్తున్న పదార్థాల నియంత్రణకు గాను రూపొందించిన మాంట్రియల్ ప్రొటోకాల్‌పై ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు 1987, సెప్టెంబర్ 16న సంతకాలు చేశాయి. ఆ తరువాత 1994, సెప్టెంబర్ 16న మరో సమావేశం జరిపి, ఓజోన్ క్షీణతను అరికట్టాలని నిర్ణయించారు. దాంతో ప్రతి సంవత్సం సెప్టెంబరు 16న అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం జరపాలని నిర్ణయించబడింది అని పేర్కొంటూ ఓజోన్ పొర పరిరక్షణకు విశ్వవ్యాప్త ప్రయత్నాలు జరుగుతున్నాయని దాని ఫలితంగానే గత 30 సంవత్సరాలలో ఎప్పుడు లేని విధంగా 2024లో ఓజోన్ పొర రంధ్రం చిన్నదిగా ఉందని ఇది ప్రజలందరి యొక్క కృషి ఫలితమేనని తెలియజేశారు.సమన్వయకర్త డాక్టర్ కందాల సత్యనారాయణ మాట్లాడుతూ ఓజోన్ పరిరక్షణ పై చుట్టుపక్కల మండలాలలో ఉన్న జూనియర్,డిగ్రీ కళాశాలల విద్యార్థులలో అవగాహన పెంచడానికి వారిని భాగస్వామ్యం చేస్తూ,కళాశాల తరపున విద్యార్థులకు వ్యాసరచన పోటీలు,క్విజ్ కాంపిటీషన్, వక్తృత్వ పోటీలు నిర్వహించి వారిని బహుమతులు అందజేసి విషయ అవగాహన కల్పించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు) ప్రిన్సిపల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బైరి సత్యనారాయణ, స్టాఫ్ సెక్రటరీ ఎంఎంకె రహీముద్దీన్,డాక్టర్ ఎమ్. రాంబాబు, డాక్టర్ రాజీరు, డాక్టర్ బి.గాయత్రి,ఏస్.రజిత, ఆర్. రుద్రాణి, డాక్టర్ సంధ్య, డాక్టర్ పూర్ణచందర్, వీరన్న ,పిడి రమేష్, మాధవి, డాక్టర్ గ్లోరి,నిజాం, రాకేష్, దేవేందర్, దివ్య, సతీష్ ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను పటిష్టం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి

### - రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి



**నర్సంపేట/సెప్టెంబర్16 (జర్నలిస్ట్ వార్త):**
అంగన్వాడీ కేంద్రాలను పటిష్టం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు హైదరాబాద్ అమీర్ పేటలోని కమీషనర్ కార్యాలయంలో అన్ని యూనియన్లతో మహిళాభివృద్ధి స్త్రీ సంక్షేమ శాఖ కమిషనర్ స్రిజన జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి వినతి పత్రం ఇచ్చి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ కు 18000 వేతనం ఇవ్వాలని, 2024 జులై 1వ తేదీన, 2025 ఏప్రిల్ లో రిటైర్మెంట్ అయినా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ కి వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ఎలాంటి షరతులు లేకుండా ఆసరా పెన్షన్లకు అర్హులను చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు.అంగన్వాడీ కేంద్రాలలో ఇప్పటికే ప్రీ ప్రైమరీ విద్య నడుస్తున్నందున ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ప్రీ ప్రైమరీ విద్యా కేంద్రాల నిర్వహణ బాధ్యత అంగన్వాడీ టీచర్స్ కు అప్పగించి వాలంటీర్లకు ఇచ్చే వేతనాన్ని అంగన్వాడీ టీచర్లకు అదనంగా ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పెద్ద పండుగ కాబట్టి ఈనెల 21వ తేదీ నుండి అక్టోబర్ 3వ తేదీ వరకు దసరా సెలవులు ప్రకటించి లబ్ధిదారులకు టి హెచ్ ఆర్ ఇవ్వడానికి అవకాశం కల్పించాలని కోరారు. పెండింగ్ ఇంటిఅద్దెలు, కూరగాయల బిల్లులు, గ్యాస్ బిల్లులు,3నెలల ఏరియర్స్,ఈవెంట్స్ బిల్లు లు పండగకు ముందే వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.పోషణ్ ట్రాకర్, ఎన్ హెచ్ టి ఎస్ రెండు యాప్ లలో ఒకే రకమైన సర్వీస్ లో ఉన్నందున ఒక యాప్ లో పనిచేసేటట్లు చూడాలని కోరడం జరిగింది. యూనిఫామ్ ప్రతిసారి మార్చకుండా డిజైన్ కలర్ కూడా ఇచ్చి డబ్బులు చెల్లించాలని కోరారు. వీటన్నిటితో పాటు ప్రధాన సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వినతి పత్రం ఇచ్చిన వారిలో యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్లా భారతి, వీరగోని రమాతార, మాచర్ల వేదవతి ఉన్నారు

# పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దు

## గ్రూప్-1 ర్యాంకర్లు కష్టపడి చదివారు - వారిని చులకన చేసి మాట్లాడడంసరికాదు

### మీడియా సమావేశంలో ర్యాంకర్ల తల్లిదండ్రుల ఆవేదన

హైదరాబాద్/**సెప్టెంబర్16(జర్నలిస్ట్ వార్త):** పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దని గ్రూప్–1 ర్యాంకర్ల తల్లిదండ్రులు కోరారు. తమ పిల్లలు కష్టపడి చదివి ర్యాంకులు సాధిస్తే కోట్లు పెట్టి కొన్నారని అభాండాలు వేస్తున్నారని వాపోయారు. రూ.3 కోట్లు– ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నారని కొందరు ఆరోపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంత డబ్బే ఉంటే తమ పిల్లఉ ఉద్యోగాలు కొనుక్కోవాల్సిన ఖర్మ లేదన్నారు.
ఇటీవలి హైకోర్టు తీర్పు, వస్తున్న ఆరోపణల నేపథ్యంలో గ్రూప్–1 ర్యాంకర్లు, వారి తల్లిదండ్రులు కొందరు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈనెల 9న గ్రూప్–1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. గ్రూప్–1 పరీక్షల నిర్వహణ, మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని వాటిని రద్దు చేయాలని కోరుతూ కొందరు, వాటిని రద్దు చేయరాదంటూ మరికొందరు దాఖలు చేసిన 12 పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు.. 222 పేజీల తీర్పును వెలువరించింది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు మీడియా సమావేశం నిర్వహించారు.అసత్య ఆరోపణలతో మనోవేదనకు గురిచేస్తున్నారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు.గ్రూప్–1 పరీక్షల వివాదాన్ని రాజకీయం చేయొద్దని,. కొందరు నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఆరోపణలు చేసేవారు వాటిని నిరూపించాలన్నారు. అప్పులు చేసి, ఓ పూట తిని.. మరో పూట తినక రెక్కలు ముక్కలయ్యేలా మా పిల్లలను కష్టపడి చదివించాం. ఎన్నో త్యాగాలు చేసి చదివిస్తే రూ.3 కోట్లు– ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నట్లు నిందలు వేస్తున్నారు. మాకు అంత స్థోమత లేదు. మీ రాజకీయాల కోసం మా పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దని వేడుకున్నారు. అంతటి స్థోమతే ఉంటే ఈ ఉద్యోగాల కోసం వెంపర్లాడమని అన్నారు. పోస్టులు కొన్నామన్న ప్రచారంతో మా పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. అవమానాలకు గురవుతున్నారని,పోస్టులు కొనుక్కున్నామన్న ఆరోపణలపై ఎలాంటి విచారణకైనా మేం సిద్ధం అన్నారు. నిందలు వేసి మమ్మల్ని మనోవేదనకు గురిచేయొద్దు. అన్ని పార్టీల నేతలు సహకరించి మా బాధలు అర్థం చేసుకోవాలి. లేనిపోని దుష్ప్రచారాలు వ్యాప్తి చేయకుండా వాస్తవాలను తెలియ పరచాలని కోరారు. మా పిల్లలు ఎంతో కష్టపడి గ్రూప్–1 ర్యాంక్ సాధించారు. హైకోర్టు మాకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు కోరారు. భర్త చనిపోతే ఓ పాఠశాలలో రూ.10వేల జీతానికి పనిచేస్తున్నా. రూ.30వేలు ఎప్పుడూ కళ్లతో చూడలేదు. రూ.3 కోట్లకు ఉద్యోగం కొన్నట్లు– నిరూపిస్తే నా మరణ శాసనం నేనే రాసుకుంటా. మా అబ్బాయికి అలాంటి ఉద్యోగం కూడా వద్దని 366వ ర్యాంకర్ తల్లి కన్నీటి పర్యంతమవుతూ చెప్పింది. ఎంతో కృషి పట్టుదలతో ర్యాంక్ సాధిస్తే.. కొంతమంది స్వార్థపరులు గ్రూప్–1ను రాజకీయం చేస్తున్నారు. ఓపిక, సహనంతో ఉన్నాం.. ఇప్పుడు చాలా బాధగా ఉంది. రూ.3కోట్లు– కాదు.. రూ.30లక్షల బ్యాంక్ బ్యాలెన్స్ కూడా చూడలేదు. రాత్రీపగలు తేడా లేకుండా కూలి పనులు చేసుకుని చదివించాం. ఆధారాలతో ఆరోపణలు చేయండని 67వ ర్యాంకర్ తల్లి లలిత ఆవేదన చెందారు. రాజకీయ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఎన్నో త్యాగాలు చేసి చదివిస్తే రూ.3 కోట్లకు ఉద్యోగాలు కొన్నామని నిందలు వేస్తున్నారు. ఫలితాలు వచ్చాక కొత్తగా ఈ రాజకీయం చేస్తున్నారు. నిందలు వేసి మమ్మల్ని మనోవేదనకు గురిచేయొద్దని, 46వ ర్యాంకర్ తండ్రి ఆవేదన చెదారు. ఉద్యోగం అమ్మింది ఎవరు? కొన్నది ఎవరో ఆధారాలు చూపించాలి. నా కుమారుడికి గతంలో ఎస్సై ఉద్యోగం వస్తే గ్రూప్–1 కోసం చదివాడు. ఇప్పుడు ఇలా నిరాధార ఆరోపణలు చేయడమేంటని 60వ ర్యాంకర్ మహేశ్ తండ్రి వాపోయాడు. ఇలా ఒక్కొక్కరు ఒక్కో తీరుగా తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

# తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా ఎన్వీఎస్ రెడ్డి నియామకం...

**ఉత్తర్వులు జారీ**

**హైదరాబాద్ మెట్రో రైల్‌కు కొత్త ఎండీ నియామకం**

**మెట్రో ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్‌కు అదనపు బాధ్యతలు**

**రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్న ఎన్వీఎస్ రెడ్డి**

హైదరాబాద్,/**సెప్టెంబర్16(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ ప్రభుత్వం పరిపాలనలో కీలక మార్పులు చేపట్టింది. నలుగురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ మెట్రో రైల్ (హెచ్ఎంఆర్) మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) పదవిలో మార్పులు చేస్తూ ప్రభుత్వం మంగళవారం ప్రకటన విడుదల చేసింది.
ఇంతకాలం మెట్రో రైల్ ఎండీగా బాధ్యతలు నిర్వర్తించిన రిటైర్డ్ అధికారి ఎన్వీఎస్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం కొత్త బాధ్యతలు అప్పగించింది. ఆయనను ప్రభుత్వానికి పట్టణ రవాణా సలహాదారు (అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ అడ్వైజర్)గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదవిలో ఆయన రెండేళ్ల పాటు కొనసాగుతారు. మెట్రో రైల్ ప్రాజెక్టులో ఆయనకున్న అనుభవాన్ని ప్రభుత్వానికి సలహాలు, సూచనలు అందించేందుకు వినియోగించుకోనున్నారు.
మెట్రో రైలు ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా శృతి ఓజా, ఎస్సీ గురుకులాల కార్యదర్శిగా కృష్ణ ఆదిత్య, హెచ్ఎండీఏ కార్యదర్శిగా కోట శ్రీవాత్సవకు అదనపు బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ అధికారిగా ఎం. రాజారెడ్డి, ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా రాజేశ్వర్ నియమితులయ్యారు.